మురిపించిన మువ్వన్నెలు..

తెలుగు యూనివర్సిటీ : సుల్తాన్‌బజార్‌లో గల ఎన్ఐఓఎస్ ప్రాంతీయ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ పరంప్రీత్ సింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.సుబ్రహ్మణ్యం

తెలుగు యూనివర్సిటీ : రెడ్‌హిల్స్ జలమండలి కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న జీఎం జన్‌షరీఫ్ డీజీఎం సరిత, మేనేజర్లు

రెడ్‌హిల్స్‌లో గల సింగరేణి భవన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సింగరేణి జీఎం ఎస్డి. ఎం. సుభాని. – తెలుగు యూనివర్సిటీ

మత్స్య శాఖ ప్రధాన కార్యాయలంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ మెట్టు సాయికుమార్, కమిషనర్ ప్రియాంక ఆల

జెండా ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్

జెండా పండుగలో పాల్గొన్న హిందూశ్మశాన వాటిక ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్, ప్రతినిధులు. – కాచిగూడ

కాచిగూడ వైశ్యహాస్టల్‌లో జెండా ఎగురవేస్తున్న వైశ్యహాస్టల్ ట్రస్ట్‌బోర్డు సభ్యులు. – కాచిగూడ

జెండా పండుగలో పాల్గొన్న గోల్నాకలోని శ్రీ సాయి గణేశ్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు. – కాచిగూడ

కాచిగూడ : చెప్పల్‌బజార్‌లో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

అంబర్‌పేట : కూరగాయల మార్కెట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్

అంబర్‌పేట : సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో జెండా ఎగురవేసిన బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మారెడ్డి

అంబర్‌పేట : గోల్నాకలో జెండా ఆవిష్కరించిన గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

సుల్తాన్‌బజార్ : టీఎన్జీఓ కేంద్ర సంఘం ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న టీఎన్జీఓ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, నేతలు కస్తూరి వెంకటేశ్వర్లు, ఎం, సత్యనారాయణ గౌడ్, శ్రీకాంత్, నాగిరెడ్డి, విక్రమ్, కె. శ్రీనివాస్, జి. జ్ఞానేశ్వర్, ఉమాదేవి, శైలజ తదితరులు

లంగర్‌హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవాలలో పాల్గొన్న అధ్యక్షుడు వెంకట్ మాధుర్, కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాములు, మాజీ అధ్యక్షుడు వెంకటేశ్‌గుప్తా తదితరులు. –మెహిదీపట్నం

కాచిగూడ, జనవరి 26 : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కాచిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి క్రిమినల్ కోర్టులు : నాంపల్లి క్రిమినల్ కోర్టుల ప్రాంగణంలో ఆదివారం గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సీబీఐ కోర్టుల ఇన్‌చార్జి, జడ్జి రఘురామ్, జిల్లా జడ్జి సురేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత పోలీసుల వందనం స్వీకరించిన జడ్జి సురేశ్ తర్వాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మహాత్ముల త్యాగాలను స్మరించిన సింగరేణి ..

తెలుగు యూనివర్సిటీ : రెడ్‌హిల్స్‌లో గల సింగరేణి భవన్‌లో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ సందర్భగా సింగరేణి జనరల్ మేనేజర్ ఎస్డీ.ఎం.సుభానీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులను ఆయన పంపిణీ చేశారు.



అబిడ్స్ : రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం తదితరులు

అబిడ్స్ : ఉస్మాన్‌గంజ్ బాస్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న టీ క్యాట్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ తదితరులు

అబిడ్స్ : నాంపల్లి తాసీల్దార్ ప్రేమ్‌కుమార్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హరిదాస్‌నగర్‌లో జాతీయ జెండావిష్కరణలో తూముకుంట అరుణ్ కుమార్, ఉస్మాన్‌బిన్ అల్ హజారి, మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ

ఇబ్రహీంబాగ్‌లో గణతంత్ర వేడుకలలో పాల్గొన్న బస్తీసంక్షేమ సంఘం నాయకులు, ఎస్సీఆర్‌పీ సొసైటీ అధ్యక్షుడు వినాయక దయానంద్ తదితరులు. –మెహిదీపట్నం

గోల్నాక: పటేల్‌నగర్ చౌరస్తాలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోషామహల్‌లోని ఎస్‌సీ, ఎస్‌టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజీ బోర్డు ఎంప్లాయిస్ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ చేసిన గౌరవ అధ్యక్షుడు జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. (అబిడ్స్, జనవరి 26)

అబిడ్స్ : మొజాంజాహి మార్కెట్ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు అశీష్‌కుమార్‌యాదవ్

జిల్లా జడ్జి చేతులమీదుగా మెమెంటో అందుకుంటున్న మెజిస్ట్రేట్ అరుణాకుమారి (నాంపల్లి కోర్టులు)



నాంపల్లి తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు. – తెలుగు యూనివర్సిటీ

సుల్తాన్‌బజార్ : మానవహక్కుల కమిషన్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్యదర్శి షహబుద్దీన్ పీఆర్ఓ పి. శ్రీనివాసరావు, స్వరాజ్యలక్ష్మి

కార్వాన్ : గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్, కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

రాజ్యాంగం స్ఫూర్తితో ముందుకు సాగాలి

తెలుగు యూనివర్సిటీ, జనవరి 26 : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ పవిత్ర గ్రంథం అని వక్తలు అన్నారు. తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆబిడ్స్ బొగ్గులకుంటలో గల తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం గణతంత్ర భారత్–జాగృతి భారత్ అనే అంశంపై భారత రాజ్యాంగ సెమినార్ జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని అవపోసనపట్టిన విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్‌గౌడ్, కె.మధు, సత్య, లింగం, వసుమతి, బంగారు శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, రాజుయాదవ్, సందీప్, అశోక్‌యాదవ్, హరీశ్‌రెడ్డి, దిశలెనిన్, శివరాజ్, వెలిచాల దత్తాత్రేయ, సీతంశెట్టి సహజన్, పసుల చరణ్, ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడినప్పుడు రాజ్యాగం ఆత్మలాగా పనిచేస్తుందని అన్నారు. బలహీనవర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించేలా కేసీఆర్ కృషి చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని ప్రాణం పెట్టి రక్షించుకొని ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేరీతిలో తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలకు ఉపయోగపడేలా పాలకులు కృషి చేయాలని వారు సూచించారు. రాజ్యాంగాన్ని గౌరవించుకొని ఫలాలను అందుకోవాలని యువతకు సూచించారు.

విద్యానందని భరతనాట్య రంగప్రవేశం

రవీంద్రభారతి,జనవరి 26 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరామ నాటక నికేతన్ ప్రఖ్యాత నాట్య గురువులు వీఎస్ రామమూర్తి, మంజుల రామస్వామి శిష్యురాలు జి.ఎన్.విజయలక్ష్మి, జీఎల్ దంపతుల కుమార్తె జి.ఎస్ విద్యానందని భరత అరంగేట్రం అలరించింది. ఆదివారం రవీంద్ర భారతిలోని మెయిన్‌హాల్‌లో విద్యానందని ప్రదర్శించిన భరత నాట్యం వీక్షకులను ఆకట్టుకున్నది. భరతనాట్య అరంగేట్రం పుష్పాంజలి గణపతి స్తుతితో ప్రారంభించి, జతిస్వరం, శబ్దం, స్వరజతి, కీర్తన, తిల్లాన అంశాలను లయబద్ధంగా ప్రదర్శించి మంగళంతో ముగించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. విద్యానందిని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో ప్రదర్శనలు చేసి మన్నలను పొందారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా రిటైర్డ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్, కవి డా.రాధాశ్రీ, సంస్కృత పండితులు సాధనా నరసింహాచార్యా, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకరశర్మ, మనిగండ్ల కిష్ణయ్యగుప్తా తదితరులు విచ్చేసి విద్యానందినిని ఆశీర్వదించారు.

వైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలి

లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న చైర్మన్ ధనుంజయ్, వైశ్యహాస్టల్ ట్రస్ట్‌బోర్డు సభ్యులు

కాచిగూడ, జనవరి 26: వైశ్యులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మనుగడ సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. వైశ్యహాస్టల్ ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ వైశ్యహాస్టల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. అన్ని కులాలకు దీటుగా వైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో సమాజిక బాధ్యతను పెంచడానికి వైశ్యహాస్టల్ చేస్తున్న సేవా కార్యక్రమాలు దోహదపడుతాయని పేర్కొన్నారు. వైశ్యహాస్టల్ చైర్మన్ గుడుగుంట్ల ధనుంజయ్, అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్,కార్యదర్శి విశ్వనాథం నాగేశ్, కార్య నిర్వహక ప్రధాన కార్యదర్శి పబ్బతి రవిప్రసన్నకుమార్, కోశాధికారి కూర రఘువీర్, కోశాధికారి పి.రాజేశ్వర్‌రావు ఉన్నారు.

త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలు

సంగీత గురువులను సత్కరించిన నిర్వాహకులు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 26: స్వర్ణ భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 178వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. సంగీత గురువులు రాధ, పద్మావతి, శారద, మణికుమారి తమ శిష్యబృందంతో కలిసి పంచరత్న కీర్తలను శ్రావ్యంగా గానం చేసి సంగీత ప్రియులను అలరించారు. కీర్తనలలోని భావాన్ని, త్యాగరాజ హృదయ స్పందన గురించి తనదైన శైలిలో ప్రముఖ సాహితీవేత్త విజయభాస్కర్ పండితులకు, పామరులకు అర్థమయ్యేరీతిలో వివరించి కార్యక్రమానికి ప్రత్యేకతను తెచ్చారు. సంగీత విద్వాంసులు కేశవదాసు(వేణువు) రామునాయుడు(వయోలిన్) జనారన్(మృదంగం) వీరస్వామి, హరి తదితరుల వాద్యసహకారంతో సంగీత కచేరీ కొనసాగింది. స్వర్ణభారతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గిడిపెల్లి శ్రీనివాస్, డైరెక్టర్ సంధ్య, మేనేజర్ ప్రసన్న ఈ సందర్భంగా గురువులను, కళాకారులను ఘనంగా సత్కరించారు.

8వ జూనియర్ టెన్నీకాయిట్ పోటీలు ప్రారంభం

అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో టెన్నీకాయిట్ పోటీలు ప్రారంభిస్తున్న అసోసియేషన్ వైస్ చైర్మన్ సుశీల్‌కుమార్

గోల్నాక, జనవరి 26: హైదరాబాద్ జిల్లా టెన్నీ కాయిట్ అసోసియేన్ ఆధ్వర్యంలో 8వ జూనియర్ టెన్నీ కాయిట్ పోటీలు ప్రారంభించారు. ఆదివారం అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో నిర్వహించిన పోటీలను తెలంగాణ టెన్నీ కాయిట్ అసోసియేషన్ వైస్ చైర్మన్ సుశీల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి ఆటల్లో పాలొనడం వల్ల చిన్నారులకు ఆరోగ్యంతో పాటు చవులో రాణించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ టెన్నీకాయిట్ క్రీడాకారుడు రాకేశ్ తో పాటు అసోసియేషన్ ప్రతినిధులు ధనుంజయ్, వెంకటేశ్, శివుడు, రాజశేఖర్, ఉమేశ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాట్యశాస్త్ర పుస్తకావిష్కరణ

నాట్యశాస్త్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, జనవరి 26: శ్రీసాయి నటరాజ అకాడమీ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ మరియు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నాట్యగురువు కళాశ్రీ డాక్టర్ రమాదేవి రచించిన నాట్యశాస్త్ర పుస్తకాన్ని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత పీఎల్ బట్టాచార్య, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, సిలికానాంధ్ర యూనివర్సిటీ అధ్యక్షుడు కూచిబొట్ల ఆనంద్, కేంద్ర సంగీత అకాడమీ అవార్డు గ్రహీత భాగవతుల సేతురాం, డాక్టర్ రమాదేవి, శ్వేతప్రసాద్‌లు విచ్చేసి కళాశ్రీ డాక్టర్ రమాదేవి రచించిన 'నాట్యశాస్త్ర' పుస్తకాన్ని ఆవిష్కరించారు. వక్తలు మాట్లాడుతూ నాట్యశాస్త్ర పుస్తకం విద్యార్థులందరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భారతీయ సంస్కృతిని భావితరాలకు అందించే తపన డా.రమాదేవికి ఉందని పేర్కొన్నారు. నాట్యశాస్త్ర పుస్తకం అన్ని భారతీయ శాస్త్రీయ నృత్యాలు అందరికీ అర్థమయ్యే విధంగా కుదించి వ్రాశారని పేర్కొన్నారు. అనంతరం ఈ పుస్తకాన్ని కూచిబొట్ల ఆనంద్‌కు రచయిత డా. రమాదేవి అందజేశారు.

జిల్లా ఖజానా కార్యాలయంలో..

రవీంద్రభారతి : నాంపల్లిలోని ఖజానా కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఉపసంచాలకులు జి.వసుంధర

లాల్‌బహుదూర్ స్టేడియంలో..

లాల్‌బహుదూర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ సోని బాలాదేవి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఉన్నతాధికారులు సుజాత, కళ్యాణి, బట్టర్, రవీందర్, మధుగౌడ్ పాల్గొన్నారు.
– హైదరాబాద్, ఆట ప్రతినిధి జనవరి 26

జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఇక లేరు

దశరథరెడ్డి(ఫైల్)

సుల్తాన్‌బజార్, జనవరి 26 : జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ కంచెర్ల దశరథరెడ్డి అనారోగ్యంతో పరమపదించారు. ఫైన్ ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్‌గా, రెడ్డి జన సంఘం అబిడ్స్ సలహాదారులుగా ఆయన పని చేశారు. అనారోగ్యంతో ఆయన ఆదివారం ఉదయం పరమపదించారు. దశరథరెడ్డి నివాసానికి వివిధ పార్టీల నాయకులు, రెడ్డి జన సంఘం నాయకులు విచ్చేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. కె. దశరథరెడ్డి ఫైన్‌ఆర్ట్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు ప్రథమ భూమికను నిర్వహించారని జేఎన్ఎఫ్ ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గంగాధర్ కొనియాడారు. ఆయన మరణం తమ విశ్వ విద్యాలయానికి తీరని లోటన్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించిన మహోన్నతుడు దశరథరెడ్డి అని యూనివర్సిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కోమటిరెడ్డి మహిపాల్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కాచిగూడ సూపర్‌ఫాస్ట్ రైల్లో దొంగతనం

కాచిగూడ,జనవరి 26: రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. నాగపూర్‌కు చెందిన నళిని నాగర్‌సోయల్–కాచిగూడ సూపర్‌ఫాస్ రైల్లో మధురై నుంచి కాచిగూడకు వస్తుండగా రేణుగుంట రైల్వేస్టేషన్ సమీపంలో బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. అందులో 3 తులాల బంగారు ఆభరణాలు, రూ.3 వేల నగదు ఉన్నట్లు తెలిపారు.ఆదివారం బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రేణుగుంట రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

పెట్టుబడిదారి అనుకూల విధానాలతో కేంద్రం చట్టాలను రూపొందిస్తుంది

కాచిగూడ,జనవరి 26:కేంద్రంలో ప్రభుత్వం పెట్టుబడిదారి అనుకూల విధానాలతో చట్టాలను రూపొందిస్తుందని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.ఏపీటీబీఈఎఫ్ 30వ త్రైవార్షిక మహాసభలు ముగింపు రోజు ఆదివారం కాచిగూడ మున్నూరు కాపు సంఘం మ్యాడం అంజయ్య హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సాంబశివరావు, ఏఐబీఈఏ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వెంకటాచలం, ఏపీటీబీఈఎఫ్ అధ్యక్షుడు రవీంద్రనాథ్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు పాలకులు చేస్తున్న కుట్రలను బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.వి.కృష్ణారావు, రెండు తెలుగు రాష్ట్రాల బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.